## 3న ఇందిరా పార్కు వద్ద బిసిల భారీ మహాసభ




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 04 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- గురువారం 02 జనవరి 2025

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు






## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ సంవత్సరం కొత్త అవకాశాలు, విజయాలు, అంతులేని ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. 'హ్యాపీ 2025! ఈ సంవత్సరం ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు, విజయాలు మరియు అంతులేని ఆనందం తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం, శ్రేయస్సు తో ఆశీర్వదించబడాలి' అని ఆయన ఎక్స్ లో పేర్కొన్నారు.

## ఆస్ట్రేలియా పర్యటనకు
# సిఎం రేవంత్

- 13న ఉన్నతస్థాయి బృందంతో వెళ్లనున్న సిఎం
- క్రీడా విశ్వవిద్యాలయ ఏర్పాటుపై పరిశీలన



**హైదరాబాద్, జనవరి 1(పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 13వ తేదీన ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో క్రీడావిశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఆస్ట్రేలియాలోని క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పరిశీలించనున్నారు. సిఎంతో పాటు ప్రభుత్వ సలహాదారుడు జితేందర్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్ ఎండి సోనీ బాల, స్పోర్ట్ చైర్మన్ శివసేనా రెడ్డి వెళ్లనున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈనెల 13వ తేదీ రాత్రి ఆస్ట్రేలియా బయలుదేరి వెళతారు. 14, 15, 16, 17 నాలుగు రోజుల పాటు సిఎం బృందం పర్యటించనుంది. అక్కడ క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఈ బృందం పరిశీలించనుంది. తిరిగి ఈనెల 18వ తేదీన సింగపూర్‌కు ముఖ్యమంత్రి బృందం అక్కడ షాపింగ్ మాల్‌ను, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలించనుంది. అదే విధంగా సింగపూర్‌లో జరుగనున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం 19వ తేదీన సింగపూర్ నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లి అక్కడ 21వ తేదీ వివరాలు 2లో

## జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

- సౌకర్యాలపై ప్రయాణికులతో మంత్రి పొన్నం ఆరా



**హైదరాబాద్, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్‌లో ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ పరిశీలించారు.. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.. క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఏశిబస్‌లో వివరాలు 2లో

## ఫార్ములా ఈ కేసు
# లొట్టపీసు కేసు

- ఏదో రకంగా జైలుకు పంపాలని చూస్తున్నారు
- మీడియా సమావేశంలో కెటిఆర్ వ్యాఖ్యలు
- పార్టీ నేతలు, అభిమానుల న్యూ ఇయర్ శుభాకాంక్షలు



**హైదరాబాద్, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ అభిమానులు కెటిఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం వివరాలు 2లో

## నేటి నుంచి
# టీజీ టెట్-2024 పరీక్ష






## భగీరథమ్మ చెరువులో
# కూల్చివేతలు సక్రమమే...

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

**హైదరాబాద్, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో కూల్చివేతలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమర్థించారు. నిబంధనలు పాటిస్తూనే ఆక్రమణలు కూల్చివేశామని ప్రకటించారు. 'నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయవచ్చు. ఇటీవల జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఇదే అంశంపై తీర్పు ఇచ్చింది. చట్టాలను పాటిస్తూ, కోర్టులను గౌరవిస్తూనే ఆక్రమణలు తొలగిస్తున్నాం. మానవతా దృక్పథంతో 24 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చాం' అని రంగనాథ్ వివరించారు. హైదరాబాద్ ఖాజాగూడలోని బ్రహ్మనికుంట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీసింది. దీనిపై గతంలో హైడ్రా కమిషనర్‌కు స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే కొనసాగిస్తున్నారని, ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఖాజాగూడలో చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతమంటూ నిర్మాణాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య తదితరులు మంగళవారం అత్యవసరంగా భోజన విరామ సమయంలో విచారించాలంటూ (లంచ్ మోషన్) పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నం.18/ఇలో 12640 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారన్నారు. హైడ్రా తరఫు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తరువాతే చర్యలు చేపట్టారన్నారు. జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అనుమతుల్లేకుండా పిటిషనర్లు వివరాలు 2లో

## రెండు రోజులు రూ.680 కోట్ల మద్యం విక్రయాలు



**హైదరాబాద్, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):**నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం అమ్మకాలతో ఎక్సైజ్ శాఖకు భారీ ఆదాయం సమకూరింది. డిసెంబర్ 30, 31వ తేదీల్లో (రెండు రోజుల్లో)నే రూ.680కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 31 వతేదీన రూ.282 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా, డిసెంబర్ 30వ తేదిన రూ.402కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2,620 వైన్స్ షాపులు, 1,117 బార్ అండ్ రెస్టారెంట్, పబ్‌ల ద్వారా వివరాలు 2లో

## 16 మంది టీచర్లపై వేటు



## జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు. బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు . షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తె చర్యలు తప్పవని హెచ్చరించారు.. డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. ఎ÷–లాట్ ఫాం లను పరిశీలించారు. ఎ÷–లాట్ ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురశెట్టి ఇతర అధికారులు ఉన్నారు.

## మాదాపూర్‌లో ఐటి కంపెనీలో అగ్నిప్రమాదం

**హైదరాబాద్, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాదాపూర్ అయ్యప్ప సొసైటీలోని ఓ వాణిజ్య సముదాయంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. భవనం ఐదో అంతస్తులోని నిపున్ ఐటీ సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో మంటలు చెలరేగాయి. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని రెండు ÷రిరజన్లతో మంటలు ఆర్పివేశారు. అగ్ని ప్రమాదంలో కార్యాలయంలోని సామగ్రి, ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిబూడిదయ్యాయి. వాణిజ్య సముదాయంలో మంటలు చెలరేగడంతో మిగిలిన కార్యాలయాల్లోని సిబ్బంది ఒక్కసారిగా బయటకు పరుగులు తీశారు.

## నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష



**హైదరాబాద్, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు 2024. అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

## భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు సక్రమమే...

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణాలు చేపట్టారన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా అంటూ న్యాయమూర్తి నిలదీశారు. కనీసం బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని అన్నారు. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని ప్రశ్నించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ల వివరణ తీసుకున్నాక.. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల్లేకుండా పిటిషనర్లు ప్రహరీ సహా ఏవైనా నిర్మాణాలు చేపట్టినట్లయితే వాటిని జీహెచ్‌ఎంసీ కూల్చివేయవచ్చని పేర్కొంటూ పిటిషన్‌పై విచారణను మూసివేశారు. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు.



## ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

నుంచి 23వ తేదీ వరకు పర్యటించనుంది.దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు 5 రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' 55వ వార్షిక సదస్సు జరగుతుంది. సిఎంతో పాటు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర ఉన్నతాధికారులు మూడు రోజులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. ప్రస్తుత పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడుల ను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ సదస్సులో 50కి పైగా దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలున్న రంగాలను చాటిచెప్పడం ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ సమావేశాల్లో 'తెలంగాణ పెవిలియన్' పేరుతో ప్రత్యేక పెట్టుబడుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

## ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు

(మొదటి పేజీ తరువాయి)

మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్ములా ఈరేస్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఏ తీర్పు వస్తుందో చూద్దామన్నారు. ఇందులో అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది అని ప్రశ్నించారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈకేసులో ఈడీ ఎదుట ఈనెల 7న హాజరుపై తన లాయర్లు నిర్ణయిస్తారని తెలిపారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని..తనకు న్యాయస్థానాల పై నమ్మకం ఉందన్నారు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. 'పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు' అంటూ సెటైర్ విసిరారు. రూ. 600 కోట్ల సంగతి అటుంచితే.. ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు.జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. రేసు కావాలని తాను నిర్ణయం తీసుకున్నాని.. వద్దనేది రేవంత్ నిర్ణయమన్నారు. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. ' నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్ రెడ్డి.. ఒక ముఖ్యమంత్రినా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది మెదటి హాఫ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు.. వచ్చే అక్టోబర్ వరకు సమయముందని తెలిపారు. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. రైతుబరోసాతో రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తిరుగుబాటు రాబోతోందన్నారు. రైతుభరోసా కొందరికికే ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు అని ప్రశ్నించారు. బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజిస్ట్రేషన్లు ఇవ్వాలని రేవంత్‌కు లేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వమే కోర్టులో కేసులు వేయిస్తోందన్నారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ÷ూగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్.. హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిన్న (డిసెంబర్ 31) విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు ఈకేసు సంబంధించి హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి రేపు (జనవరి 2) ఈడీ ముందుకు విచారణకు హాజరుకానున్నారు. అలాగే జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హాజరవుతారు. వీరిద్దరి విచారణ మీద ఈనెల 7 కేటీఆర్ ఈడీ విచారణకు హాజరుకావాలా వద్దే అనేదానిపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## రెండు రోజులు రూ.680 కోట్ల మద్యం విక్రయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్సైజ్ శాఖకు ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు. ఇక డిసెంబర్ 23వ తేదీన రూ. 193 కోట్లు, 24న రూ. 197 కోట్లు, 26న రూ. 192 కోట్లు, 27న రూ. 187 కోట్లు, 28న రూ. 191 కోట్లు, 30న రూ. 402 కోట్లు, 31న రూ. 282 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు సమకూరింది. **40 టీంలతో ఎక్సైజ్ దాడులు..** నూతన సంవత్సర వేడుకల్లో 40 టీంలతో ఎక్సైజ్ దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి కమలా సన్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి తొమ్మిది గంటల నుంచి బుధవారం తెల్లవారుజామున రెండు గంటల వరకు జరిగిన దాడుల్లో నాలుగు కేసులు నమోదు చేశామన్నారు. రెండు చోట్ల గంజాయి పట్టుకోవడంతో పాటు ఒక పబ్బు పరిసర ప్రాంతాల్లో ఇద్దరు వ్యక్తులకు డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందని ఆయన తెలిపారు. రెండు చోట్ల 313 గ్రాముల గంజాయి పట్టుబడినట్లు ఆయన పేర్కొన్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి తో పాటు 17 మంది అధికారులు నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి అక్రమ మద్యం, డ్రగ్స్ ఆక్రమ రవాణా గురించి పర్యవేక్షించారు. నూతన సంవత్సర సంబరాల్లో విధులు నిర్వహించిన సిబ్బందిని వివి కమలా సన్ రెడ్డి అభినందించారు.**287 ఈవెంట్స్ ద్వారా రూ.56.46 లక్షల ఆదాయం..** నూతన సంవత్సర వేడుకలకు ఎక్సైజ్ శాఖ 287 ఈవెంట్స్‌కు అనుమతులిచ్చింది. ఈ అనుమతుల ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ. 56.46లక్షల ఆదాయం సమకూరింది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 243 అనుమతులు ఇవ్వగా మిగిలిన జిల్లాల్లో 44 అనుమతులు ఇచ్చారు. ఈవెంట్ అనుమతుల్లో రూ. 2.50 లక్షలతో ఒక అనుమతి, రూ. లక్ష తో మూడు అనుమతులు, రూ. 50 వేలతో ఏడు అనుమతులను ఇచ్చారు. 2023 డిసెంబర్ 31వ తేదీన 224 అనుమతులకు మంజూరు చేయగా రూ.44.76 లక్షల ఆదాయం వచ్చింది.

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**హైదరాబాద్, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):**కొత్త సంవత్సరం వేడుకలు మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. చిన్నా, పెద్దా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో భాగస్వాములై.. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. ఇక న్యూ ఇయర్ సంబురాలు ముగియడంతో.. బుధవారం ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆలయాలకు భక్తులు తరలి వెళ్తున్నారు. నూతన సంవత్సరం రోజున తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, అంతా శుభం జరగాలని భక్తులు కోరుకుంటున్నారు. ఇక భక్తుల తాకిడిని ముందే ఊహించిన ఆలయాల అధికారులు.. వారి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ, జోగులాంబతో పాటు ఇతర ఆలయాలకు భక్తులు బారులు తీరారు. దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. హైదరాబాద్ నగరంలోని చిలుకూరు బాలజీ టెంపుల్, బిర్లా మందిర్, పెద్దమ్మ తల్లి ఆలయం, జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్‌లోని టీటీడీ ఆలయాలు, పద్మారావు నగర్‌లోని స్కంధగిరి టెంపుల్‌కు భక్తులు పోటెత్తారు.

## షరతుల పేరుతో రైతుల నోట్లో మట్టికొట్టే యత్నం

● రైతుభరోసాపై హరీష్ రావు విమర్శలు



**సంగారెడ్డి, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** షరతుల పేరిట రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బుధవారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'పత్తి, చెరకు, పసుపు పంటలకు ఒకసారి మాత్రమే రైతు భరోసా ఇస్తామంటున్నారు. కొండలు, గుట్టలు సాగు చేసే వారికి రైతు భరోసా రాదని చెబుతున్నారు. ఇప్పుడు రైతు భరోసాకు కూడా షరతులు పెడుతున్నారు.రైతు భరోసా కోసం రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకుంటారంట. బడా కంపెనీలు, కార్పొరేట్ వ్యాపారులకు మాత్రం ఎలాంటి షరతులు ఉండవు. రైతులను దోషిగా నిలబెట్టే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు? రైతులను మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఏ దరఖాస్తు లేకుండా భారాస ప్రభుత్వం రైతుబంధు ఇచ్చింది. కాంగ్రెస్ నాయకుల చుట్టూ రైతులు తిరగాలని ఈ ప్రభుత్వం చూస్తోంది. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పినట్టు ఎకరానికి రూ.15వేల చొప్పున ఇవ్వాలి. వానాకాలం, యాసంగి పంటలకు కలిపి ఒకేసారి రూ.15వేల చొప్పున ఇవ్వాలి' అని

## 16 మంది టీచర్లపై వేటు




**హైదరాబాద్, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మీ, కిరణ్‌కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు. యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## 3న ఇందిరా పార్కు వద్ద బిసిల భారీ మహాసభ




**హైదరాబాద్, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):**బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తడితేవడానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ మహాసభ పోస్టర్ ను ఆ సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం విడుదల చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్ తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకుని ఈ నెల 3న ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ బీసీ మహాసభకు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ విద్యార్థి జేఏసీతో పాటు మరిన్ని ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి. బీసీల కోసం పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ కవితకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని ఆ సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ప్రకటన చేశారు. తాము పెద్ద సంఖ్యలో మహాసభకు హాజరవు తాయని, తమ హక్కులను సాధిస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం కాలయాపన చేసే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కూడా బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయలేదని చెప్పారు. కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడం, రిజర్వేషన్ల పెంపు ప్రధాన డిమాండ్లుగా తాము మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బీసీ మహాసభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్ కాలేజీ ముందు బీసీ మహాసభ పోస్టర్లను తెలంగాణ విద్యార్థి జేఏసీ ప్రదర్శించింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు ఎమ్మెల్సీ కవిత చేస్తున్న కృషికి తాము మద్దతు ప్రకటిస్తున్నామని, విద్యార్థి లోకమంతా ఎమ్మెల్సీ కవిత చేపడుతున్న కార్యక్రమల్లో పాల్గొంటామని ప్రకటించారు.కవిత నివాసంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొల్లా శివశంకర్, పెంట రాజేష్, సుంకోజు కృష్ణమాచారి, ఆలకుంట్ల హరి, కుమారస్వామి, విజేందర్ సాగర్, రాచమల్ల బాలకృష్ణ, కోళ్ల శ్రీనివాస్, సాల్వా చారి, మురళి, నిమ్మల వీరన్న, లింగం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాల హక్కులను పరిరక్షించాలి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి వినతి పత్రం అందజేసిన షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్



**హనుమకొండ ప్రతినిధి, జనవరి 1(పీసీడబ్ల్యూ న్యూస్):** షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ కోసం, జనాభా దామాస ప్రకారం కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ కల్పించి, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణకు పాటుపడాలని, ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం కలిసికట్టుగా పోరాడాలన్నారు. మంగళవారం స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి, వరంగల్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ మర్యాదపూర్వకంగా కలిసి, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని కోరుతూ.. వినతి పత్రం అందజేశారు. అనంతరం పసునూరి మనోహర్ మాట్లాడుతూ..దేశంలో కొన్ని వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా వెనకబడి ఉన్నాయి. తరాలుగా కొనసాగుతున్న కులవ్యవస్థ కారణంగా కొన్ని వర్గాలు అంటరానితనానికి గురయ్యాయి. వీరిలో షెడ్యూల్డ్ కులాల వారు ఒక వర్గం, షెడ్యూల్డ్ తెగల వారు మరో వర్గం. వీరిపై సమాజం అనేక ఆంక్షలు విధించడంతో అభివృద్ధికి దూరంగా ఉండిపోయారు. వీరి హక్కులను పరిరక్షించడానికి, ఆయా వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా కమిషన్లను ఏర్పాటు చేశాయని, ఫలాలు అన్ని వర్గాలకు అందుతలేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దేశవ్యాప్తంగా జనగణన చేసి, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణకు పాటుపడాలని కేంద్ర ప్రభుత్వాన్ని పసునూరి మనోహర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి,జిల్లా నాయకులు గుర్రపు యాదగిరి, ఇంద విజయ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాల పార్టీ సిపిఐ

- సిపిఐలో పలువురి చేరికలు
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా పోరాటాల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేది సిపిఐ మాత్రమే నని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో హనుమాన్ నగర్ ప్రాంతానికి చెందిన పలువురు ఎంసిపిఐ నుండి సిపిఐ లో చేరగా వారికి చాడ వెంకట్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావస్తున్నాయని, ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ఎర్రజెండా ఉత్సవాలు ఘనంగా నిర్వహించా లన్నారు. ఎన్నో త్యాగాలు, పోరాటాలతో సిపిఐ పునీతమైందని, పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి,జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎన్. అశోక్ స్టాలిన్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, యేషబోయిన శ్రీనివాస్, కండె నర్సయ్య,మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి , మాలోతు శంకర్, బత్తిని సదానందం, రమేష్ దేవా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

సిపిఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యేను కలిసిన కలిసిన టీఎన్జీఓస్ నాయకులు

**హనుమకొండ ప్రతినిధి, జనవరి 1 (పీసీడబ్ల్యూ న్యూస్):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని, బుధవారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని, టీఎన్జీవోస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. అతి తక్కువ కాలంలోనే అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ ఉద్యోగుల సంక్షేమం పట్ల నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యోగుల కృషితోనే సంక్షేమ ఫలాలు నియోజకవర్గ ప్రజలకు అందుతాయని నియోజకవర్గ సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉంటానని ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కొరకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య,అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘ నేతలు కత్తి రమేష్ ,రాము నాయక్, లక్ష్మీప్రసాద్, మోయిజ్, జిల్లా నేతలు సురేష్, రామజనేయులు, రాజీవ్, రాజేశ్వర్ రెడ్డి, అనూప్, ప్రణయ్, పృథ్వి,అశోక్,గోపి కిషోర్, ప్రవీణ్, రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఎంపీ, డా. కడియం కావ్యకు నూతన సంవత్సర-2025 శుభాకాంక్షలు తెలిపిన పసునూరి మనోహర్, నేతలు



**హనుమకొండ ప్రతినిధి, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** నూతన సంవత్సరం అడుగుడిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, బుధవారం హనుమకొండ ప్రశాంతి నగర్ లోని వారి కార్యాలయంలో వరంగల్ పార్లమెంటు సభ్యురాలు (ఎంపీ) డాక్టర్ కడియం కావ్య ను, ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, రాష్ట్ర నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి,జిల్లా నాయకులు గుర్రపు యాదగిరి, ఇంద విజయ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డికి నూతన సంవత్సర-2025 శుభాకాంక్షలు తెలిపిన పసునూరి మనోహర్





**హనుమకొండ ప్రతినిధి, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** నూతన సంవత్సరం అడుగుడిన సందర్భాన్ని పురస్కరిం చుకొని, బుధవారం హనుమకొండ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో.. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని, ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, రాష్ట్ర నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి,జిల్లా నాయకులు గుర్రపు యాదగిరి, ఇంద విజయ రావు తదితరులు పాల్గొన్నారు.

# కడియం కుటుంబానికి న్యూ ఇయర్ శుభాకాంక్షల వెల్లువ

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు..
- మల్లికాంబ మనోవికాస కేంద్ర మానసిక దివ్యాంగులతో కలసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న ఎంపీ, ఎమ్మెల్యే
- ఎంపీ, ఎమ్మెల్యేలకు చిల్పూర్ ఆలయ వేద పండితుల ఆశీర్వచనం





**హనుమకొండ ప్రతినిధి, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ, కనకదుర్గ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో 2025 నూతన సంవత్సరం సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కి, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరికి ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మానసిక దివ్యాంగ చిన్నారులతో కలసి కేక్ కట్ చేశారు. చిన్నారులకు ఎంపీ ఎమ్మెల్యే స్వయంగా స్వీట్స్ తినిపించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ.. 2025 ఈ నూతన సంవత్సరం, ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో గడపాలని, గ్రామాలలో ప్రశాంత వాతావరణంతో పల్లెలు పైర్లు పచ్చగా కళకళలాడాలని, విచ్చేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిల్పూర్ ఆలయ వేద పండితులు నూతన సంవత్సరం పురస్కరించుకుని ఎంపీ, ఎమ్మెల్యేలకు వేద ఆశీర్వచనం అందజేశారు.



# ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు నూతన సంవత్సర-2025 శుభాకాంక్షలు తెలిపిన పసునూరి మనోహర్, నేతలు



**హనుమకొండ ప్రతినిధి, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** నూతన సంవత్సరం అడుగుడిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, బుధవారం హనుమకొండ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, రాష్ట్ర నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి,జిల్లా నాయకులు గుర్రపు యాదగిరి, ఇంద విజయ రావు తదితరులు పాల్గొన్నారు

# నూతన సంవత్సర క్యాలండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి





**హనుమకొండ ప్రతినిధి, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ ప్రజాభవన్ లో నేడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర-2025 క్యాలండర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ,హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, నాయకులు కోన శ్రీకర్, బొజ్జ సమ్మయ్య యాదవ్, బంక చంద్ర శేఖర్, రాజేశ్వరి , ఇందిరా , కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఆంగ్ల నూతన సంవత్సర ప్రత్యేక పూజలు

**- ప్రభుత్వ విప్ అట్లూరి లక్ష్మణ్ కుమార్**



**వెల్గటూర్, జనవరి 01 (పిసిడబ్ల్యూ.న్యూస్ ప్రతినిధి):** నూతన ఆంగ్ల సంవత్సర మొదటి రోజు పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయ స్వామిని మరియు వేములవాడ సిరి రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్. 2025 జనవరి మొదటి రోజున ఉదయం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి అనంతరం రాజరాజేశ్వర స్వామికి కోడె మూడుపులు చెల్లించికొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందించి ఆశీర్వదించారు.లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కొత్త సంవత్సరములో కాంగ్రెస్ ప్రజలకు అన్ని విధాలల అభివృద్ధి చెందడానికి ప్రయత్నిస్తుందని, ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి జరగాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దైవాన్ని కోరినట్టు ఆయన తెలిపారు.





## ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్...

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని సిఎం ఇంటివద్ద కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని పలు అభివృద్ధి పనుల గురించి మాట్లాడారు.

## విద్యుత్ షాక్ తగిలి మహిళ మృతి



**మంథని, జనవరి 01 (పిసిడబ్ల్యు న్యూస్):** పెద్దపెల్లి జిల్లా మంథని మండలంలో విద్యుత్ షాక్ తో మహిళ మృతి సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం..అడవి సోమనపల్లి గ్రామానికి చెందిన కడారి లక్ష్మి(52)సం. పొలం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ మోటర్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. గతంలో భర్త మృతి చెందడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జగదేవ్ పెట చర్చిలో నూతన సంవత్సరం

### - కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తీ శైలేందర్ రెడ్డి



**వెల్గటూర్, జనవరి 01 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జగదేవపేట గ్రామంలోని చర్చిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరీ సోదరీమణులకు ప్రజలకు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జగదేవ్పేట గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల తిరుపతి, ఉమ్మడి వెల్గటూర్ యువత కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రమేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు...

### - మేనేని రోహిత్ రావు, టిపిసిసి రాష్ట్ర అధికారిక ప్రతినిధి..

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 01 (పిసి డబ్ల్యూ న్యూస్):** నూతన సంవత్సర వేళా విశేషంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సన్నిహితులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు, మరి ముఖ్యంగా కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ యువతను రాజకీయాల్లోకి రావాలని ఆహ్వానించిన మన ప్రియతమ నాయకులు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు.



## పోటీతత్వంతోనే విజయాలు సొంతం: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...






**బెజ్జంకి, జనవరి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోటీ తత్వంతో ఆడినప్పుడే క్రీడల్లో విజయాలను సొంతం చేసుకోవచ్చని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం బెజ్జంకి మండల కేంద్రంలో బెజ్జంకి క్రికెట్ అసోసియేషన్ (బీసీఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న (47)వ ఉమ్మడి జిల్లా స్థాయి ఎమ్మెల్యే క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించాలన్నారు. నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా క్రీడల్లో సత్తా చాటవచ్చన్నారు. గ్రామీణ ప్రాంత యువకులు క్రికెట్ లో చక్కటి ప్రదర్శన ద్వారా గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని, తద్వారా మానకొండూర్ నియోజకవర్గానికి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని, ఓటమి గెలుపునకు నాంది కావాలన్నారు. (47)సంవత్సరాలుగా నిర్విరోధంగా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం గొప్ప విషయమని ఆ నిర్వాహకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్,లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సందీప్,పార్టీ నాయకులు చెప్యాల శ్రీనివాస్, పర్ష సంతోష్, ఎండీ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## భీమ కోరేగావ్ సౌర్య విజయ దివాస్ వేడుకలు

- భీమా కోరేగావ్ అలాగే స్ఫూర్తితో పోరాడుతాం
- దళితుల ఆత్మగౌరవ పోరాట విజయమే భీమా కోరేగావ్
- సమతా సైనిక్ దళ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కొతారి శ్రీనివాస్




**మంథని, జనవరి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** జనవరి 1వ తేదీన 205 సం.శౌర్య విజయ దివస్ ని పురస్కరించుకొని మంచిర్యాల పట్టణంలోని బైపాస్ వద్ద అమరవీరుల స్తూపం దగ్గర భీమా కోరేగావ్ యుద్ధ వీరులను స్మరించుకుంటూ నేతకాని మహర్ సేవా సంఘం, సమతా సైనిక్ దళ్, భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంక్షేమ సంఘం, దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి,కోవత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి సమతా సైనిక్ దళ్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కొతారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహర్ వీరుల వీరత్వాన్ని చరిత్రను గుర్తు చేస్తు బడుగు బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన రోజు 1818 జనవరి 01 ప్రతి ఒక్కరు తెలుసుకొని కుల వివక్ష చూపించిన పీష్వా రాజులపై మహర్ పోరాట యోధుల యుద్ధ విజయానికి చిహ్నమే భీమా కోరేగావ్ అని పేర్కొన్నారు. 500 వందల మంది మహర్ వీరులు 28 వేల మంది పీష్వా సైన్యంతో మహారాష్ట్ర కోరేగావ్ లోని భీమా నది వద్ద భీకర యుద్ధం చేసి 1818 జనవరి 1న విజయం సాధించారు. వేల సం.ల బానిస సంకెళ్లు తెంచుకోవాలని ప్రతిజ్ఞ భూని 500 మంది మహర్ సైన్యం, 200 మంది బ్రిటిష్ సైన్యంతో కలిసి 200 కిలోమీటర్ల నడిచి భీమా నది ఒడ్డుకు చేరుకున్నారు. 20 వేల మంది పదాతి దళం, 8000 మంది అశ్విక దళంతో కనుచూపుమేరలో కనిపిస్తున్న పీష్వా సైన్యాన్ని చూస్తే ఎవరికైనా వణుకు పుడుతుంది. కానీ బతికితే పోరాట వీరులుగా బతకాలని లేదంటే హీనమైన బతుకులతో చావాలని నిర్ణయించుకున్న మహర్ సైన్యం పీష్వా సైన్యంతో యుద్ధానికి తలపడింది. తిండి లేకుండా కాలినడకన వచ్చి కూడా మహర్ సైన్యం సింహం లాగా పిష్వా సైన్యాన్ని ఎదుర్కోవడాన్ని చూసి బ్రిటిష్ లెఫ్టినెంట్ కాల్నల్ ఆశ్చర్యపోయి భీకర పోరాటంలో భీమా నది ఎర్రబడింది. పీష్వా సైన్యం వెనక్కి తగ్గింది. అమరులైన మహర్ సైనికులకు బ్రిటిష్ వారు స్మారక స్తూపం కట్టించడమే కాకుండా మహర్ సైనికులతో మహర్ రెజిమెంట్ ఏర్పాటు చేశారు. డా"అంబేద్కర్ జీవించి ఉన్నంతకాలం ప్రతి సంవత్సరం జనవరి 01 వ తారీకున కోరేగావ్ వచ్చి మహర్ వీరుల విజయోత్సవ స్థూపం దగ్గరే రోజంతా గడిపేవారాని అన్నారు. వారి చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకొని ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం సిద్ధార్థ రాంమ్మూర్తి,నేతకాని మహర్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం స్వామి,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కొప్పులేశ్వర్‌కు బారాస నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**వెల్గటూర్, జనవరి 01 (పిసిడబ్ల్యూ. న్యూస్ ప్రతినిధి):** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ఎండపల్లి బారాస మండల శాఖ అధ్యక్షులు సింహాచలం జగన్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఎల్లేటి కృష్ణారెడ్డి, రాజారాంపల్లి మాజీ ఎం.పీ.టీ.సీ గాజుల మల్లేశం ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జగన్ మోహన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి రియాజ్, బూరగడ్డ మౌనిక, రాజశేఖర్,బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల బా.రా.స పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఎలేటి కృష్ణారెడ్డి రాజరాంపల్లి మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం మారం జగన్మోహన్ రెడ్డి ఎండి రియాజ్ గాదం భాస్కర్ దుర్గం కృష్ణ చొప్పదండి సురేందర్ బూరగడ మౌనిక, రాజశేఖర్, సురేందర్ మహేందర్, భాస్కర్ భా.రా.స నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.




## కార్మికుల బాధ్యతే - యాజమాన్య బాధ్యత...

- రహదారులు సరిగా లేకుంటే డ్రైవర్ ఏం చేస్తాడు?
- రోడ్డు భద్రత మాసోత్సవాలని ప్రసంగించడం కాదు
- బాధ్యత గల డ్రైవర్‌కి భద్రత ఎంత ఉన్నదనేది ముఖ్యం






**తొర్రూరు ప్రతినిధి, జనవరి 1(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ రీజినల్ లోని తొర్రూరు టీ జి ఎస్ ఆర్ టి సి బస్ డిపోలో బుధవారం డిపో మేనేజర్ పద్మావతి ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు డిపో లోని గ్యారేజీ ఆవరణలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ నుండి ఎం వి ఐ సాయి చరణ్, వెంకట్ రెడ్డి పాల్గొని జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలనుదేశించి ప్రసంగిస్తూ జనవరి నెలలో ఉదయంపొగ మంచు ఎక్కువగా కురుస్తున్నందున డ్రైవర్లు వాహనాలను ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా నడపాలని సూచించారు. అధికారులు కూడా ఆర్టీసీ బస్సులు ప్రమాదానికి గురికాకుండా చూసే బాధ్యత కూడా వారి పైనే ఉంది. ఉదాహరణ తీసుకుంటే తొర్రూర్ నుండి ఉప్పల్ ఎక్స్ రోడ్ వైపు వెళ్లే బస్సులన్నీ పెద్ద వంగర దగ్గరలో అర్ధాంతరంగా వాగుపై నిలిచిపోయిన వంతెన ప్రమాద స్థాయిలోనే ఉంది. ఎదురుగా భారీ వాహనాలు వస్తే ఆర్టీసీ డ్రైవర్లు ఏమి చేయాలో దిక్కులేని పరిస్థితిలో నడుపుతున్న విషయాన్ని అధికారులు గమనించాల్సిన పరిస్థితి ఉంది. ఉదయం సమయంలో మంచు కురిస్తే ఆ ప్రాంతంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా లేకపోలేదు.మహబూబాబాద్ నుండి తొర్రూర్ కి వస్తున్న రహదారిలో నెల్లికుదురు అంబేత్కర్ విగ్రహం మూలమలుపు వద్ద అక్కడ హోటల్ ప్రాంతంలో ద్విచక్ర వాహనాలన్నీ రోడ్డుపైనే నిలిపితే డ్రైవర్లు పడుతున్న అవస్థలు ఎంతమంది చూస్తున్నారు. ఇదే రహదారిలో సోమరం కుంట తండా బస్టాప్ నుండి కుంట వద్ద రహదారి కోతకు గురైంది. అధికారులు రహదారుల విషయంలో జాగ్రత్తలు తీసుకొని డ్రైవర్లకు సూచనలు ఇవ్వండి. డ్రైవర్లు కూడా సరైన పద్ధతిలో నడుపుతున్నారని అనుకోవడం కూడా పొరపాటే?. ఆర్టీసీ డ్రైవర్లు తమ నివాసం నుండి విధి నిర్వహించేందుకు డిపోకు వస్తున్న క్రమంలో ఎంతమంది తల కి హెల్మెట్ ఉందో మీరే గమనించండి. డిపో మేనేజర్ పద్మావతి ప్రసంగిస్తూ ప్రతి ఒక్క ఉద్యోగి రోడ్డు భద్రత పాటిస్తూ ఓపికగా జాగ్రత్తగా తమ యొక్క విధులను నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ యోగ చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎఫ్ విజయ్ కుమార్, ఎస్ టి ఐ రజిత రెడ్డి, ఎల్ హెచ్ గోపాల్ రెడ్డి, ఏ డి సి సూపర్వైజర్లు, మెకానికులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలి

- టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి
- ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు
- కేక్ కట్ చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు

**ఖమ్మం, జనవరి 1(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. నూతన సంవత్సరం -2025 ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి పాల్గొని మాట్లాడారు. జర్నలిజంలో నూతన వరవడిని సృష్టిస్తూ ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వాయిస్ ఆఫ్ వర్డ్స్ స్టాఫ్ రిపోర్టర్ అర్వపల్లి నగేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వంగూరి ఈశ్వరి, అంతోటి శ్రీనివాస్, మెట్రో శీలం వెంకటేశ్వరరెడ్డి, పొన్నెబోయిన పానకాలరావు, వుల్లోజి రమేష్, పులి శ్రీను, గోవింద్, ఆశయం రోసిరెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, మందుల వెంకటేశ్వర్లు, ఉపేందర్, సికే న్యూస్ ఉపేందర్, యాదగిరి, పి వెంకటేశ్వర్లు, స్టార్ శ్రీను, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.





# వెలుగు వివోపై అవినీతి ఆరోపణలపై విచారణ














- **ఏమి తేల్చకుండానే వెను తిరిగి వెళ్ళి పోయిన విచారణ అధికారి**
- **అయోమయంలో వెలుగు మహిళా పొదుపు సంఘాల సభ్యులు**

**బయ్యారం, జనవరి 1(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని వెలుగు స్త్రీ నిధి మహిళల సాధికారత కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పొదుపు సంఘాలు నడిపించేది వివో లే, ఇష్టా రాజ్యంగా అధికారుల అండతో,మహిళా పొదుపు సంఘాల నుండి నెల,నెల వారు తీసుకున్న అప్పులు మీటింగ్ లంటూ వారి వద్ద డబ్బులు వసూలు చేస్తూ,బ్యాంకులో కట్ట వలసినధాని కంటే డబ్బులను అదనంగా సభ్యులు నుండి వసూళ్లకు పాల్పడుతూ, వివోలు వారి జేబులో వేసుకుంటున్నట్లు మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళితే బాలాజీ పేట గ్రామంలో వివో గా పనిచేస్తున్న వసంత పై మహిళా సంఘాలు తమ వద్ద నుండి అధిక డబ్బును వసూలు చేస్తూ, వారి పై అనుచితంగా ప్రవర్తిస్తున్నట్లు,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు గత పక్షం రోజుల క్రితం పొదుపు సంఘాల ఫిర్యాదు చేశారు. ఫిర్యాదునందుకున్న కలెక్టర్ జిల్లా డి.ఆర్.డి.ఏ పీడి, మరియు సంబంధిత అధికారులకు విచారణ కు ఆదేశం ఇచ్చినట్లు సమాచారం.మంగళవారం బాలాజీ పేట గ్రామంలో స్త్రీ నిధి, వెలుగు బ్యాంకు లింకేజి డబ్బులు, మహిళా సంఘాల నుండి వసూలు చేస్తున్న ఆర్థిక లావాదేవీలపై విచారణ చేపట్టారు.ఈ విచారణకి జిల్లా అధికారి జయశ్రీ గ్రామంలోని మహిళా సంఘాల గ్రూపు లీడర్లను,సభ్యులను పిలిచి విచారణ చేపట్టగా వాటిలో స్త్రీ నిధి రుణాలు,వెలుగు రుణాలు అధికంగా వసూలు చేసినట్లు మహిళా సంఘాలు ఆరోపించాయి.స్త్రీనిధి లోన్ల పేరిట మహిళా సభ్యురాలు ఇన్సూరెన్స్ ల పేరుతో బ్యాంకులలో ఇన్సూరెన్స్ కట్ చేసుకొని ఉన్నా వివో మాత్రం అదనంగా ఒక్కొక్కరి నుండి రూ 3,350 రూపాయల నుండి రూ.5 వేల వరకు ఇన్సూరెన్స్ పేరిట మరియు అప్పులు ఇప్పించినందుకు,వసూలు చేసినట్లు ఆరోపించారు.లక్ష రుణం తీసుకున్న వారి నుండి శాంత గ్రూపు,బరిగెల మంగమ్మ గ్రూపు సభ్యులకు స్త్రీ నిధి రుణము రూ. 75 వేల రూపాయలు,బ్యాంకు లింకేజీ ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల రుణం ఇప్పించి అధిక మొత్తం వసూళ్లు చేసినట్లు తెలిపారు.రుణం పేరిట అదనంగా ఒక్కొక్కరి నుండి రూ. 1000 రూపాయలు అదనంగా ఇచ్చినట్లు సభ్యులు ఆరోపించారు.గ్రామంలో సుమారుగా 10 నుంచి 15 గ్రూపుల వరకు అధికంగా డబ్బులు వసూలు చేసినట్లు వివో పై మహిళా సంఘాల సభ్యులు ఆరోపించారు. విచారణ చేస్తే తమ బండారం బయట పడుతుందేమోనని అధికారుల నుండి ముందస్తు సమాచారం తెలుసుకున్న వెలుగు వివో వసంత కుటుంబ సభ్యులు ఫోన్ పే నుండి బాధితుల ఫోన్ పే లకు ఇన్సూరెన్స్ పేరిట అధికంగా వసూలు చేసిన రూ. 3500 రూపాయలకు బదులు,రూ.3150 రూపాయలు మాత్రమే,11 మంది సభ్యులకు తిరిగి ఫోన్ పే ద్వారా చెల్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి.వివో కార్మిక సంఘ మండల అధ్యక్షురాలుగా,అదే విధంగా మండల వెలుగు వివో అధ్యక్షురాలుగా కొనసాగుతుందని గ్రామ సంఘ మహిళా నాయకులు తెలిపారు.తమ పలుకుబడితో అధికారులు అండదండలతో నిరక్షరాస్యులైన మహిళా సంఘాలను ఆసరా చేసుకొని తమ నుండి అధికంగా వసూలు చేసినట్లు ఆరోపణలు బలంగా ఉన్నాయి.వివో ను ఎవరు ఏమి చేయలేరనే ఉద్దేశంతోనే కూలి,నాలి చేసుకుంటూ రూపాయి, రూపాయి కూడా పెట్టి, బ్యాంకు లింకేజీ అప్పులను, స్త్రీ నిధి అప్పులను సక్రమంగా కట్టిస్తున్నాని అధికారులను నమ్మ బలికి,లింకేజి,అప్పుల పేరిట ప్రతి సభ్యురాలి నుండి వేల రూపాయలు అధనం చార్జీలతో 30 నుండి 60 నెలల వరకు ఒక్కో సభ్యురాలు నుండి వసూలు చేసినట్లు సమాచారం.మండల ఏపిఎమ్ నర్సింహారావు విధులు సక్రమంగా నిర్వహించాల్సి ఉండగా,ఆ అధికారి కనుసన్నలలో వివోనే తమను ముంచిందని,విచారణ అధికారుల ముందే బాధితులు ఆవేధనతో ఆరోపించారు.విచారణ అధికారి అడిషనల్ డి ఆర్ డి ఓ జయశ్రీ , ఫోన్ లో వివరణ కోరగా బాలాజీ పేట పొదుపు సంఘాల ఆర్థిక లావాదేవిలలో వివో అధికంగా వసూళ్లు చేసినట్లు మహిళా సభ్యులు తమకు తెలిపారని,దీనిపై ఎన్ని డబ్బులు,ఎప్పటి నుండి గ్రూపు సభ్యులు నుండి డబ్బుల వసూళ్ల వివరాలు లెక్కలు చేసి జిల్లా డిఆర్డిఏ పీడి మధుసూదన్ కు సమగ్ర రిపోర్టు ఇస్తామని,మీకు వివరాలు అందించలేమని బదులిచ్చారు.

# వర్ధన్నపేటలో నూతన బృందావనం గోశాలను ప్రారంభించిన స్థానికులు







- **చిరకాల కోరిక తీరింది మల్ల పాక అనిల్ కుమార్**

**తొర్రూరు ప్రతినిధి, జనవరి 1(పిసిడబ్ల్యూ న్యూస్):** గోమాతలను పూజించేవారు ఎందరో ఉన్నారు. గోమాతలో ఎంతోమంది దేవుళ్ళు ఉంటారు అనేది ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. గో ప్రేమికులు ఎందరో ఉన్నారు అందులో వరంగల్ జిల్లా,వర్ధన్నపేట మండల వాస్తవ్యుడు మల్లపాక అనిల్ కుమార్ వీరితోపాటు అదే గ్రామానికి చెందిన మధుకర్ వీరిద్దరూ గత కొన్ని సంవత్సరాలు గా గోశాలను నిర్వహించాలని ఆలోచన నేటికీ నెరవేరిందని అన్నారు. వర్ధన్నపేట గ్రామానికి చెందిన అనిల్ కుమార్ తిరుమలాయ పాలెం వెళ్లే రహదారిలో తన సొంత భూమిలోనే గోశాలను నిర్మాణం చేశారు. కావలసిన అనుమతులన్నీ తీసుకొని 2025 నూతన సంవత్సరం రోజున గోశాలను ప్రారంభించాలన్న కోరికతో తొర్రూరు మండల కేంద్రంలో గల గోశాల నుండి రెండు గోవులను తీసుకువచ్చి బృందావనం అనే పేరుతో బుధవారం గోశాలను ప్రారంభించారు. గోశాలను ప్రారంభించిన అనిల్ కుమార్ ను పి సి డబ్ల్యూ పలకరించగా తన మనసులోని ఆలోచన విధానాన్ని తెలియపరిచారు. చిన్నతనం నుండే గోవులంటే ఎంతో ప్రేమ అని గోషాలను నిర్వహించి 30 గోవుల వరకు పెంపొందించాలని ఆలోచన కలిగిందని అన్నారు. గోశాలకు కావలసిన అన్నిఅనుమతులు తీసుకొని తొర్రూరు గోశాల నిర్వహిస్తున్న కుమారస్వామిని సంప్రదించగా లిఖిత పూర్వకంగా రాయించుకొని రెండు గోవులను తీసుకువెళ్లే దుకు అనుమతి ఇచ్చారు.వరదన్నపేటలో నూతన గోశాలను ప్రారంభిస్తున్నామని తోరూర్ గోశాల నిర్వాహకులు కుమారస్వామిని,కక్ర అశోక్ రెడ్డిలను, పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టు మనోహర స్వామిని వర్ధన్నపేటకు రావలసింది అనికోరగా గోశాల ప్రారంభోత్సవానికి వెళ్లడం జరిగింది. అక్కడి ప్రశాంత వాతావరణం వారి సొంత భూమిలో నిర్వహించిన గోశాల గ్రామస్తుల మద్దతు అన్ని విధాలుగా గోశాలకు వీలు కలిగే విధంగా ఉన్నదని కుమారస్వామి పేర్కొన్నారు. మనం ఎవరైనా సరే జై గోమాత అనుకుంటే మన కోరికలన్నీ నెరవేరిపోతాయని అన్నారు. గోవులంటే ఎనలేని ప్రేమతో గోశాలలో ఉన్న గోవులను మొత్తం కంటికి రెప్పలా కాపాడుకుని తోరూర్ వాస్తవ్యుడు కక్ర అశోక్ రెడ్డి నీ చూడగానే గోవులన్నీ అతని చుట్టే తిరుగుతూ గోవులలో మమేకమైపోతారు . గోవులకు అతను చేసే సేవ మాటలలో చెప్పలేనిదని ప్రతి ఒక్కరూ ఆయన సేవను కొనియాడుతారు.





## ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బెంచీలను ఏర్పాటు చేసిన డిఎం

**తొర్రూరు ప్రతినిధి, జనవరి 1(పిసిడబ్ల్యూ న్యూస్):** టీ జి ఎస్ ఆర్ టి సి బస్ బస్టాండ్ తొర్రూర్ లోపలి ప్రాంతం కాకుండా ప్రాంగణంలోని ఆరుబయటనే ప్రయాణికుల విశ్రాంతి కొరకు కొన్ని బెంచీలను అమర్చారు. అదే కాకుండా ప్రయాణికులు బస్టాండ్ లోపలికి వచ్చే సమయంలో ఆ ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను నిలపటం వలన ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందని దృష్టిలో ఆలోచన చేసి వాటిని ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ పద్మావతి పేర్కొన్నారు. బస్టాండ్ లోనికి వచ్చే వాహనదారులు ఎవరైనా సరే బస్టాండ్ లోనికి వచ్చే దారి గుండా లోనికి రావలసిందిగా బస్సులు బయటకు వెళ్లి దారి మార్గం నుండి వాహనాలు లోనికి రాకుండా సెక్యూరిటీ గార్డును నియమించడం జరిగిందని బస్ స్టేషన్ ఇంచార్జ్ మల్లికార్జున్ తెలియజేశారు. బస్సులకు ఎదురుగా వచ్చి ప్రమాదాలను కొనితెచ్చు కో కూడదనిఅన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకుండా ప్రతి ఒక్క వాహనదారులు అర్థం చేసుకొని ఇతరులకు గాని బస్సులకు కానీ ఇబ్బందులు కలిగించకుండా చూడాలని పేర్కొన్నారు.

## కరీంనగర్ రూరల్ డివిజన్ నూతన ఏసీపీగా శుభం ప్రకాష్ బాధ్యతల స్వీకరణ...



**కరీంనగర్ టౌన్, జనవరి 01(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని రూరల్ డివిజన్ ఏసీపీగా ఏఎస్పి శుభం ప్రకాష్ ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు. మహారాష్ట్ర వార్ధా జిల్లాకు చెందిన శుభం ప్రకాష్ 2022 బ్యాచ్ తెలంగాణ క్యాడర్ ఐపీఎస్గా ఎంపికయ్యారు, గ్రేహౌండ్స్ నందు కమాండర్ గా విధులు నిర్వహించిన ఆయన సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఐపీఎస్ కేటాయించిన పోస్టులలో కరీంనగర్ రూరల్ ఏసీపీగా కేటాయించారు.

## అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**జగిత్యాల, జనవరి 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** అర్బన్ మం. అంబారీపేట్ గ్రామ ఫారెస్ట్ లో నగర్ వన్ యోజన కార్యక్రమం లో భాగంగా 2 కోట్ల రూపాయలతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆయన వెంట రవి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మన్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,అచ్యుత రావు, కౌన్సిలర్ లు బద్దం లత జగన్, కోలగాని ప్రేమలత సత్యం, కూతురురాజేష్, తోటమల్లికార్జున్, కోరే గంగమల్లు, అల్లే గంగాసాగర్, కో ఆప్షన్ సభ్యులు,పద్మ రావు, శ్రీనివాస్, నాయకులు దాసరి ప్రవీణ్, రామ్మోహన్ రావు, కత్రోజ్ గిరి,మహేష్,కూతురు శేఖర్,చి మనోహర్,జంగిలి శశి, భూమయ్య,శ్రీనివాస్ రావు,లవంగ శ్రీనివాస్, మల్లేష్,అంజి రెడ్డి,భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ భాస్కర్





**హసన్‌పర్తి, జనవరి 01(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ యుగంధర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని హన్మకొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అలాగే వినయ భాస్కర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరారు. బి ఆర్ ఎస్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ వీరితో పాటు పార్టీ సీనియర్ నాయకులు గిన్నారపు రవీందర్, మేకల యుగంధర్, 66 వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, పుల్ల నరేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయాలి: సిపిఐ నాయకుల డిమాండ్

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 01(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలం హన్మాజీపల్లి పల్లిలో ఇళ్ల స్థలాలు పట్టాలు పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు హన్మాజీపల్లి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ మండల నాయకుడు పిప్పల్ల కనకయ్య మాట్లాడుతూ ఇండ్ల స్థలాలకు పట్టాలు పంపిణీ చేసిన తర్వాతనే ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని కోరారు పట్టాలు ఉంటేనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారని ఇప్పటివరకు పట్టాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని గ్రామంలో దాదాపు 300 ఇండ్ల వరకు ఉన్నాయి దీని ద్వారా అర్హులైనటువంటి పేదలు ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులు గా మారుతున్నారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పట్టాల పంపిణీ చేయాలి తర్వాతనే ఇందిరమ్మ ఇండ్లు సర్వే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలోమండల నాయకులు కూన మల్లయ్య యువజన నాయకులు మోలుగురి ఆంజనేయులు దుర్మట్ల రాజమల్లు దాసరి రవి పూజారి మల్లయ్య అనవేనీ లక్ష్మాన్ పూజారి రాజయ్య రవి బత్తిని సంపత్ ఎండీ నయీమ్ తదితరులు పాల్గొన్నారు



# లక్కమారి కాపు పొదుపు సంఘం రజతోత్సవ వేడుకలు

- రాజకీయంగా లక్కమారి కాపులు ఎదగాలి

**సంగెం, జనవరి 01(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగెం మండలంలోని వంజరపల్లి గ్రామ లక్కమారికాపు పొదుపు సంఘం 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా అధ్యక్షులు పెంతల రాజు అధ్వర్యంలో రజతోత్సవ వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన లక్కమారి కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ మాట్లాడుతూ... ఒక కుల సంఘం 25 సంవత్సరాలుగా ఐక్యతతో ఉంటూ ఎలాంటి భేషజాలకు పోకుండా అందరూ కలిసి, లక్కమారి కాపు సంఘంలోని సభ్యులు ఒకరికి ఒకరి సహాయ పడుతూ పొదుపు సంఘాన్ని నడపడం చాలా గొప్ప విషయం..రాష్ట్రంలో వేలాది గ్రామాల్లో ఉన్న లక్కమారి కాపు కులస్థులకు వంజరపల్లి గ్రామం ఆదర్శంగా నిలుస్తుంది.నూతన సంవత్సరం సంధర్భంగా కుటుంబ సభ్యులతో ఈ వేడుకలు జరుపుకోవడం వలన అందరూ తమ తమ బంధువులను



కలుసుకున్న అనుభూతిని పొందుతారని అన్నారు.అలాగే రాజకీయంగా కూడా లక్కమారి కాపులు గ్రామాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికంగా పోటీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్కమారికాపు రాష్ట్ర నాయకులు మంద రాజమల్లు,అనుముల నర్సిరెడ్డి,గూడ సుదర్శన్ రెడ్డి,కూస రవీందర్,గోనె రవీందర్,జిల్లా నాయకులు ఎడాకుల



మల్లారెడ్డి,కూస రవి,గోనె మల్లారెడ్డి,రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ పెంతల స్రవంతి అనిల్,మాజీ ఉప సర్పంచ్ పెండ్లి చిన్న రాజిరెడ్డి,గ్రామ కమిటీ పాలక వర్గ సభ్యులు,గణకుడు,కుల భాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- సంగెం మండలం పల్లర్ గూడ గ్రామం ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**సంగెం, జనవరి 01 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగెం మండలంలోని పల్లార్ గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జిల్లా పాలనాధికారి డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్న విధానాన్ని ఆమె పరిశీలించారు. ఇందిరమ్మ యాప్ లో ఏ విధంగా లబ్ధిదారుల వివరాలు నమోదు చేస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మొబైల్ యాప్ ద్వారా ఆన్ లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పూర్తయిన సర్వే వివరాలను ఆరా తీశారు. ప్రజాపాలన లో దరఖాస్తులో నమోదు కాని వారి పేర్లు నమోదు చేసేలా ఎడిట్ ఆప్షన్ ఇస్తున్నామని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అర్హులందరి పేర్లు అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు.. వాటి స్థానంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకొస్తే, అలాంటి వారి వివరాలను కూడా యాప్లో పొందుపర్చాలని సూచించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సర్వేలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారుల వివరాలు ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నమోదు చేయాలని, సర్వే ను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జడ్పీ సీఈవో రాంరెడ్డి, తహసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో రవీందర్, గ్రామ కార్యదర్శి అజయ్, సెర్ప్ సీసీ బొజ్జ సురేష్, అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమారస్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గన్నేరువరం పోలీస్‌లను ఆశ్రయించిన ప్రేమ జంట



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 01(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలకేంద్రానికి చెందిన ప్రేమ జంట పెళ్లి చేసుకుని పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. మండల కేంద్రం గన్నేరువరం చెందిన శివ, శిరీషాలు జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు ఆలయంలో పెళ్లి చేసుకుని అనంతరం పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు. దీంతో పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.

## ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలు పార్టీ నాయకులు...

**మానకొండూర్,జనవరి 01(పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్న ని కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ వద్దూరి విజయ్ కుమార్,యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్,ఇప్పలపల్లి చంద్రశేఖర్ లు ఉన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల, జనవరి 1(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బోగోజీ ముకేష్ ఖన్నా ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి..ఈ సందర్భంగా వారు మాట్లాడతూ నూతన సంవత్సరం లో ప్రజలు అందరూ సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని, తెలంగాణ రాష్ట్రము అభివృద్ధి పథం లో అగ్ర భాగన ఉండే విధంగా కాంగ్రెస్ పాలన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కొత్త. మోహన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి. విజయలక్ష్మి, దేవేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, నాయకులు గాజుల రాజేందర్, రమేష్ రావు, మున్నా, నేహాల్, రఘు వీర్ గౌడ్, బొల్లి శేఖర్,మహంకాళి. రాజన్న,షకీల్, రాజేందర్, షాకీర్, రాము, ఆశీఫ్, రాకేష్‌లు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్
- క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ



**టేకుమట్ల, డిసెంబర్ 1 (పిసిడబ్ల్యూ న్యూస్):** యువత చదువుతోపాటు, క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. మండలంలోని అంకుషాపూర్ యూత్ ఆధ్వర్యంలోసంక్రాంతి సెలవుల్లో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ని ఆయన క్రీడాకారులు.నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ,సెలవు దినాల్లో యువత చెడువ్యసనాలకు అలవాటు పడకుండా,క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.క్రీడా పోటీల వల్ల ఇతర ప్రాంతాల యువకులతో పరిచయాలు ఏర్పడి స్నేహ పూర్వకంగా వ్యవహరించడంతోపాటు, శారీరకంగా మానసిక ంగా ఎంతో దృఢంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట గట్టయ్య.కోయల చిరంజీవి. వంగ నరేష్.నునేటి రమేష్.నానవేణి రాజు.గొల్లపల్లి శ్రీకాంత్.రాజు.పండుగ అనిల్‌నాయకులు అంకుషాపూర్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల, జనవరి 1(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( జనవరి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

